10వ పాఠము: ప్రవచన అధికారము మరియు ప్రాసంగికత

A. మోషే ప్రవక్త మరియు అతని ప్రవచన అధికారము

1. నిర్గమకాండము 3:1-10 — దేవుని ప్రవక్తగా ఉండుటకు మోషే పిలువబడిన సంఘటన నుండి మనము ఏ పాఠములను నేర్చుకొనవచ్చును?
2. నిర్గమకాండము 4:1-9 — దేవుని నుండి ప్రవచన అధికారముతో తాను పంపబడినాడని మోషేకు నిశ్చయపరచుటకు ప్రభువు ఏ అతీంద్రియ సూచక క్రియలను ఇచ్చెను?
3. దేవుని ప్రవక్తగా ఉండుటకు వచ్చిన పిలుపును అంగీకరించకుండా మోషే సాకులు చెప్పినప్పుడు ప్రభువు ఏవిధముగా స్పందించెను? నిర్గమకాండము 4:10-17
4. ప్రవక్తయైన మోషేకు ఇచ్చిన తన వాగ్దానమును ప్రభువు ఏవిధముగా నెరవేర్చెను? హొషేయా 12:13
5. దేవుడు మనలను చేయమని అడిగిన కార్యములను చేయకుండుటకు మనము ఎటువంటి సాకులు చెప్పుచున్నాము?
6. గబ్రియేలు దూత మరియను దర్శించినప్పుడు ఆమె ఇచ్చిన సమాధానము నుండి మనము ఏ పాఠమును నేర్చుకొనవచ్చును? లూకా 1:34-38

B. యేసు మరియు ఆయన ప్రవచన అధికారము

1. కొండమీది ప్రసంగము యొక్క ముగింపును, దానికి జనసమూహము చూపిన స్పందనను చదువుడి. మత్తయి 7:24-29
2. యేసు యొక్క అధికారము శాస్త్రుల మరియు పరిసయ్యుల అధికారమునకు ఏవిధముగా భిన్నమైనది? యోహాను 17:1-2
3. యేసు తన పరిచర్యలో అధికారముతో మాటలాడిన సందర్భముల నుండి కొన్ని ఉదాహరణలను పంచుకొనుడి.
   a. మార్కు 1:21-27 — దయ్యమును వెళ్లగొట్టుట
   b. లూకా 8:22-25 — తుఫానును అణచివేయుట
   c. యోహాను 11:38-44 — లాజరును మృతులలోనుండి లేపుట
   d. ఇతర ఉదాహరణలు ఏమైనా ఉన్నాయా?
4. మృతులలోనుండి పునరుత్థానుడైన తరువాత యేసు ఏ ధైర్యమైన ప్రకటన చేసెను? మత్తయి 28:18
5. యేసు అనుచరులు ఆయన అధికారమునకు లోబడి నిలిచినప్పుడు ఏ కార్యములు సాధ్యమగును? మత్తయి 10:1, 7-8; యోహాను 14:12-14; అపొస్తలుల కార్యములు 3:1-8 మొదలైనవి.

C. సంపూర్ణ బైబిలు యొక్క ప్రవచన అధికారము

a. 2 **తిమోతికి** 3:15-17**లో నమోదు చేయబడిన అపొస్తలుడైన పౌలు ప్రేరేపిత సాక్ష్యము నుండి మనము ఏ పాఠములను నేర్చుకొనవచ్చును**?

b. **దేవుని ప్రవక్తల వ్రాతలు నిర్లక్ష్యము చేయబడిన కాలములు ఉన్నాయి. పవిత్ర లేఖనములు తిరిగి కనుగొనబడినప్పుడు యోషీయా రాజు దినములలో ఏమి జరిగెను**? 2 **రాజులు** 22:1-13; 23:1-3, 25

c. **దేవుని ప్రవక్తల వ్రాతలు నిర్లక్ష్యము చేయబడిన ఇతర కాలములను పంచుకొనుడి** (**చీకటి యుగములు**, **మన కాలము మొదలైనవి**).

d. **పవిత్ర లేఖనములను ధ్యానించుచుండగా కీర్తనకర్త ఏ నిర్ణయము తీసుకొనెను**? **కీర్తన** 119:16

e. **దేవుని వాక్య అధికారమును విని అంగీకరించువారికి ఏ ఆశీర్వాదములు వాగ్దానము చేయబడినవి**? **ప్రకటన** 1:1-3; **కీర్తన** 119:105; 32:8 **మొదలైనవి**.

f. **ప్రవక్తల వ్రాతల అధికారమును అంగీకరించి**, **మీరు నేర్చుకొనుచున్న సత్యములను జీవితములో అన్వయించుకొనుట వలన మీరు ఏ ఆశీర్వాదములను పొందియున్నారు**?